క్లుప్తంగా

రీసర్వే వేగవంతం చేయాలి



కొండబోయిన పల్లెలో రీసర్వేపై చర్చిస్తున్న ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి

సీఎస్‌పురం(పామూరు): భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి పారదర్శకంగా నిర్దేశిత సమయం లోగా పూర్తి చేయాలని కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండబోయినపల్లెలో జరుగుతున్న భూ రీసర్వే పనులను గురువారం తహసీల్దార్ డి.మంజునాథరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భూ రీసర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వవద్దన్నారు. రైతుల వద్ద నుంచి పత్రాలను తీసుకుని వారి సమక్షంలో రీసర్వే చేయాలని సూచించారు. మండల సర్వేయర్, సచివాలయ సర్వేయర్‌లు, పాల్గొన్నారు.

కూలీలందరికీ పని కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గాయం సావిత్రి

హనుమంతునిపాడు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న కూలీలందరికి పని లేదనకుండా కల్పించాలని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఎఫ్‌ఏలు, టీఏలకు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించాలన్నారు. జాబ్ కార్డు వివరాలు, ఉపాధి పథకం ద్వారా జరుగుతున్న పనులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.రంగసుబ్బరాయుడు, ఏపీఓ వెంకటేశ్వర్లు, టీఏలు, ఎఫ్‌లు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

సీఎస్‌పురం(పామూరు): జిల్లాలోని ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ శనివారం ఒంగోలులోని డీఈఓ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.నాయబ్‌రసూల్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ సీఎస్‌పురం మండల శాఖ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. మాలకొండయ్య, చంద్రశేఖర్, శ్రీహరి, సుబ్బారెడ్డి, శ్రీను, రామకృష్ణ, చెన్నయ్య, రవీంద్ర, సుబ్బరాయుడు, అహ్మద్, ఇండ్ల ప్రసాద్ పలువురు పాల్గొన్నారు

చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలి



శిక్షణలో పాల్గొన్న ఐసీడీఎస్ పీడీ హీనాసుజన్

సింగరాయకొండ: చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయడమే జ్ఞానజ్యోతి కార్యక్రమ ఉద్దేశమని ఐసీడీఎస్ పీడీ హీనా సుజన్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ శిబిరంలో గురువారం ఆమె పాల్గొన్నారు. డైరెక్టర్ హీనా సుజన్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య 3 నుంచి 5 ఏళ్ల వయసున్న చిన్నారులకు ఎంతో ముఖ్యమన్నారు. సీడీపీఓ మల్లీశ్వరి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌకర్యాలు మెరుగుపరుస్తాం



సమావేశంలో పాల్గొన్న ఎంపీడీఓ జయమణి

సింగరాయకొండ: దళిత కాలనీలను అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద మండలంలో శానంపూడి గ్రామం ఎంపికైందని ఎంపీడీఓ డి.జయమణి అన్నారు. శానంపూడి పంచాయతీ కార్యాలయంలో గురువారం పీఎంఏజీవై పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ పథకం కింద గ్రామానికి రూ.20 లక్షల నిధులు మంజూరవుతాయని, ఈ నిధులతో రోడ్లు, మురుగుకాలువలు నిర్మించుకోవటానికి అవకాశం కలుగుతుందన్నారు. సర్పంచ్ బల్లికూర బ్రహ్మయ్య, ఇఓ సాంబశివరావు, ఎంపిటిసి ఆదిపోగు సుమతి, హెచ్‌ఎం వీరమ్మ, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విజేత వార్షిక వేడుకలు

కనిగిరిరూరల్(హనుమంతునిపాడు): స్థానిక పవిత్ర ఫంక్షన్ హాలులో విజేత అకాడమీ వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పసుపులేటి అరుణోధర్, మున్సిపల్ చైర్మన్ గఫాలు పాల్గొని మాట్లాడారు. మానవత సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, మదర్ సేవా సమితి అధ్యక్షుడు సయ్యద్ యాసీన్, కోమిటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానం.. ఆలకించేదెవరు..?



ఇళ్లలోని మరుగుదొడ్లలోకి వచ్చిన మురుగునీరు



విష్ణాలయం వీధిలో రోడ్డులో మురుగునీరు

- కొండపిలో లోపించిన పారిశుధ్యం
- పేరుకే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర
- ఫొటోలకే పరిమితం అవుతున్న అధికారులు.

కొండపి:

ప్రభుత్వం ఆర్భాటంగా స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పల్లెలో పారిశుధ్యం మాత్రం అధ్వాన స్థితిలోనే ఉంది. మంత్రి స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపిలో పారిశుధ్యం అత్యంత అధ్వానంగా తయారైంది. కానీ ఏ ఒక్క అధికారి పట్టించుకోరు. కొండపిలో కొన్ని ప్రాంతాల్లో పూడికతీత పనులు ప్రారంభించి కొంతమేర పూర్తి చేశారు. కొండపి మెయిన్ రోడ్డులోని జెండా చెట్టు ప్రాంతంలో కాలువలో చెత్తాచెదారం నిండి పోయి పోలీస్‌స్టేషన్ ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీరు జెండా చెట్టు సమీపంలో నిలిచిపోతుంది. కాలువలో నీరు అక్కడే ఉండడంతో ఆ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లోని డ్రైనేజీ నీరు నీరు కాలువలోకి వెళ్లేందుకు పైపులు వేస్తే కాలువలు నిండి కాలువలోని డ్రైనేజీ మొత్తం బాత్రూంలోకి వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఎక్కడి నుంచే ప్రవహించే మురుగు నీరంతా మా మరుగుదొడ్లకి వస్తుంటే ఆ దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ మురుగు నీరు వల్ల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

అంతటా అదే పరిస్థితి..

కొండపిలో మేజర్ ప్రాంతాల్లో పారిశుధ్యం ఎంతో అధ్వానంగా తయారైంది. స్థానిక విష్ణాలయం వీధిలో మురుగు కాలువలో నిండి రోడ్డుపైకి ప్రవహిస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో ప్రయాణం చేయాలంటే బురదలో నడవాల్సి వస్తోందని వాపోతున్నారు. స్టేట్ బ్యాంకు నుంచి పోలీస్‌స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టినా సైడుకాలువల నిర్మాణం చేయలేదు. కొండపిలో పలు ప్రాంతాల్లో సైడ్ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న సమయంలో ముందుగా ఆ ప్రాంతంలో సైడ్ కాలవలు నిర్మించిన తర్వాతే రోడ్డు పనులు చేపడతారు. కానీ ఇక్కడ వీటికి భిన్నంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

డివైడర్ మధ్యలో పిచ్చి మొక్కలు.

కొండపిలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని బండ్లను పెట్టి డివైడర్లుగా ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టంగుటూరు రోడ్డు నుంచి, బస్టాండ్ సెంటర్ వరకు ఉన్న డివైడర్ల మధ్యలో పిచ్చి మొక్కలు విపరీతంగా మొలిచాయి. పిచ్చి మొక్కలతో పాటు డివైడర్ చుట్టూ మట్టి కుప్పలుగా కుప్పలుగా పేరుకుపోయింది. నిత్యం అధికారులు మెయిన్ రోడ్డులో ప్రయాణిస్తూ ఉన్నా అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో పారిశుధ్యం ఈ రకంగా ఉండే పల్లెల్లో ఏ రకంగా ఉంటుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



డివైడర్ మధ్యలో పిచ్చిమొక్కలు

ఇళ్లల్లోకి మురుగు నీరు వస్తోంది:



సైడు కాల్వల పూడికతీత పనులు ప్రారంభించి మధ్యలో ఆపేశారు. దీంతో మురుగు నీరు మొత్తం ఇళ్లలోకి వస్తోంది. ఆ దుర్వాసనతో అల్లాడిపోతున్నాం. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. అధికారులు సైడు కాలువల పూడికతీత పనులు ప్రారంభించి మురుగునీరు ఇళ్లలోకి రాకుండా చూడాలి.

కె.మధు, స్థానికుడు

పారిశుధ్యం అధ్వానం:

కొండపిలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. మంత్రి ప్రాతినిధ్యం వహించే ప్రాంతంలోనే ఈ విధంగా ఉండే ఎలా. అధికారులు స్పందించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలి.

వై.మహేష్.స్థానికుడు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



మేళతాళాలతో ఉత్సవంగా పూజాసామగ్రి, పట్టువస్త్రాలను తెస్తున్న చైర్మన్, ఈఓ



కలశప్రతిష్ట, అభిషేకంలో పాల్గొన్న చైర్మన్, ఈఓ, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో స్వామి 67వ సప్తాహ్నిక, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రుత్వికుల వేదమంత్రాల నడుమ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా అర్చకులు మంకాల శివప్రసాద్‌శర్మ, పప్పు శ్రీకాంత్‌లు ఉదయం గణపతిపూజ, కలశస్థాపన, నవగ్రహ మండపారాధన, రుత్విగ్వరణము, లక్ష్మీగణపతి, దత్తాత్రేయ హోమములు నిర్వహించారు. అనంతరం మృతికాసంగ్రహ దీక్షాహోమాలు, రాత్రికి పల్లకిసేవ, రథంపై గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొని అర్చకులకు రుత్వీకరణ చేశారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. కొమ్మినేని వెంకట్రావు, ఉభయదాతలు గుత్తి వెంకటరాజ, అనిల్‌కుమార్, బుజ్జమ్మ, యశశ్విని భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుల నియామకం

కనిగిరి రూరల్(హనుమంతునిపాడు): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆరు మండలాలకు పార్టీ అధ్యక్షులను నియమించారు. కనిగిరి మండల అధ్యక్షునిగా మడతల కస్తూరి రెడ్డి, పామూరు గంగసాని హుసేన్‌రెడ్డి, హనుమంతునిపాడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, వెలిగండ్లకు గజ్జల వెంకటరెడ్డి, పీసీపల్లికి గోపవరపు బొర్రారెడ్డి, సీఎస్‌పురం మండలానికి పలుగుల్ల మల్లికార్జునరెడ్డిలను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. మండల అధ్యక్షులుగా నిమితులైన వారు పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదురెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, కనిగిరి ఇన్‌చార్జి దద్దాలనారాయణయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వంపై వత్తిడి తేవాలి



మర్రిపూడిలో ధర్నా చేస్తున్న నేతలు



సీఎస్‌పురంలో ధర్నా చేస్తున్న రైతుసంఘం నాయకులు


సీఎస్‌పురం(పామూరు): వెలిగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు నిధుల కేటాయింపు కోసం పశ్చిమ ప్రకాశానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు అన్నారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. 2025–26 వార్షిక బడ్జెట్‌లో ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తిచేసేందుకు తక్షణం నిధులు కేటాయించాలన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తిచేసి సాగునీరు అందిస్తేనే పశ్చిమ ప్రకాశం సస్యశ్యామలమవుతుందని, తాగునీటితో ఫ్లోరైడ్ సమస్య దూరం అవుతుందన్నారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మంజునాథరెడ్డికి అందజేశారు. వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, రైతుసంఘం మండల అధ్యక్షుడు అంకేపల్లి వెంకటేశ్వరరెడ్డి, వెంకటసుబ్బయ్య, మోహన్, పి.నారాయణ, జి.నారాయణ పలువురు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలాన్ని వెలిగొండ ప్రాజెక్ట్‌లో చేర్చి బడ్జెట్‌లో రూ. 2వేల కోట్లు కేటాయించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. జిల్లా కాంగ్రెస్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతానికి సాగర్ కుడికాలువ రెండవ దశ పొడిగిస్తామని పాలకులు మోసం చేశారన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

పామూరు: వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ గురువారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్‌మౌలాలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కె.మాల్యాద్రి మాట్లాడుతూ బడ్జెట్‌లో రూ.2 వేలకోట్లు కేటాయించి మొదటిదశ పనులు, నిర్వాసితులకు పరిహారం ఇచ్చి మొదటిదశలోని సాగుభూములకు నీరు ఇవ్వాలని లేకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వీరనారాయణ, ఖాదర్‌బాషా, శంకర్, పలువురు పాల్గొన్నారు.

వాహనదారులకు రూ.22 వేల జరిమానా

టంగుటూరు: హెల్మెట్ భారం కాదు బాధ్యత అని సింగరాయకొండ సీఐ హజరత్తయ్య అన్నారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు హెల్మెట్ వినియోగం పై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ట్రాక్టర్ డ్రైవర్లు ట్రక్కు డోర్లు తీసి ప్రయాణించకూడదని తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు నిర్వహించి 165 వాహనదారులకు రూ.22000 జరిమానా విధించారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ హజరత్తయ్య


ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గాయం సావిత్రి

హనుమంతునిపాడు: వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో గురువారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఉన్న మందులు, ల్యాబ్, ఓపీ, ఆస్పత్రి వసతులు పరిశీలించారు. అనంతరం మందులు అన్ని రకాల వ్యాధులకు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వివరాలు, విధి రికార్డులను నిర్వహణ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమయపాలన పాటించి ఆరోగ్య సిబ్బంది ఆస్పత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎంపీడీఓ ఎం.రంగసుబ్బరాయుడు, తహసీల్దార్ దిలీప్ కుమార్, మెడికల్ అధికారి దార్ల సందీప్‌కుమార్, కమిటీ సభ్యులు సర్పంచ్‌లు కత్తిరాజారావు,పల్లపోలు రత్న పాల్గొన్నారు.


అక్రమ లేఔట్లను అడ్డుకోకుంటే చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామాంజనేయులు

కొండపి: మండలంలోని అన్ని పంచాయతీల్లో అక్రమ లేఔట్లను అడ్డుకోకపోతే పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ అధికారిపై శాఖపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ పి.మురళి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ కోటరాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములలో అక్రమంగా లేఅవుట్లు వేసి అమ్మకాలు చేస్తున్న కారణంగా పలు రకాల వివాదాలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వ్యవసాయ భూముల్లో లేఅవుట్లు నిర్మించేందుకు పంచాయతీ అనుమతి తీసుకోవాలని సూచించారు. మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 299 అర్జీలు రాగా అందులో 36 ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా నెలాఖరు నాటికి పరిష్కరించాలన్నారు. ఎంపీడీఓ రామాంజనేయులు మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో పారిశుధ్య లోపాలు పరిష్కరించేందుకు రెండు రోజుల సమయం ఇస్తున్నామన్నారు. పెద్దకండ్లగుంట ఎంపీటీసీ సుబ్బారావు తమ పంచాయతీలో వీధిలైట్లు వెలగడం లేదని, రాత్రిళ్లు తిరగాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వైస్ ఎంపీపీ వేముల ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు బాబురావు,సర్పంచులు,ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు



పీసీపల్లి: కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బాపాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఏర్పాటు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. తహసీల్దార్ ఉష, పోతు కొండారెడ్డి, ఎస్ఓ సుజాత, రామయ్య, నాగేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్యాంసన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి సురేష్



శ్యాంసన్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి సురేష్

పొన్నలూరు: మండలంలోని చౌటపాలెం ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త చుండి శ్యాంసన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి దగ్గర చికిత్స పొందుతున్నాడు. దీంతో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్, పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య గురువారం చౌటపాలెం గ్రామానికి వెళ్లి శ్యాంసన్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని, కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ అనుమోలు ప్రసాద్‌లు రూ.15 వేలు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఎంపీటీసీ కాట్రగడ్డ నరసింగరావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్య నిర్వాహణ కార్యదర్శి మన్నెం చిన వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ దారా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మకు నివాళులు



లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి, ఆదిమూలపు

పొన్నలూరు: పొన్నలూరు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు తల్లి బెజవాడ లక్ష్మమ్మ దశదిన కర్మకు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్య నిర్వాహణ కార్యదర్శి మన్నెం చిన వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు దారా మాధవరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి, దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు.

అక్రమ లేఅవుట్లు వేస్తే చట్టపర చర్యలు



అక్రమ లే అవుట్‌లో నిర్మాణ పనులు అడ్డుకున్న పంచాయతీ సెక్రటరీ అంకయ్య

కొండపి: మండలంలోని వ్యవసాయ భూమిలో అక్రమంగా లేఅవుట్లు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి బిళ్ల అంకయ్య తెలిపారు. స్థానిక పాదిలి రోడ్డులోని వ్యవసాయ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న లే అవుట్లను పంచాయతీ పర్మిషన్ లేనందున నిర్మాణాలను పంచాయతీ కార్యదర్శి బిళ్ల అంకయ్య ఆపివేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ పంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమ లే ఔట్లు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొండపిలోని కేజీ కండ్రికలో వ్యవసాయ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న లే అవుట్లను పరిశీలించారు. అక్రమ వెంచర్లు వేసి కూడా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, వాటిపై సబ్ రిజిస్టర్‌కు లేఖ రాస్తామన్నారు. అక్రమంగా లే అవుట్లు నిర్మిస్తున్న చోట ప్రజలు ఆపోహలకు పోయి కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి



తన్నీరు దివ్య తల్లిదండ్రులకు నగదును అందజేస్తున్న మంత్రి స్వామి

కొండపి: పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని మంత్రి స్వామి అన్నారు. కొండపిలోని స్థానిక జూనియర్ కళాశాల 47వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు విలువతో కూడిన విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి అధ్యాపకులను గౌరవించాలని, వారు అందించే విలువైన విజ్ఞానాన్ని అందుకోవాలని సూచించారు. చదివే మనిషికి సమాజంలో విలువ అందిస్తుందన్నారు. సింగరాయకొండలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో జిల్లా ఐదోవ ర్యాంకు సాధించిన తన్నీరు దివ్యకు రూ.7000 నగదు బహుమతిని విద్యార్థిని తల్లిదండ్రులకు మంత్రి స్వామి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రేమ్ కుమార్,అధ్యాపకులు పాల్గొన్నారు.